నల్లగొండలో పారిశుధ్యం భేష్ : సీడీఎంఏ గౌతమ్

పానగల్‌లో డంపింగ్ యార్డును పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న సీడీఎంఏ గౌతమ్

నీలగిరి, ఆగస్టు 9 : నల్లగొండ పట్టణంలో పారిశుధ్యం పనులు బాగున్నాయని సీడీఎంఏ(కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ ఐఏఎస్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని డంపింగ్ యార్డు, ఏబీసీ బ్లాక్‌తోపాటు పలు వీధులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలో రోడ్ల చాలా శుభ్రంగా ఉన్నాయని, ఎక్కడ కూడా చెత్త లేకుండా చేసినందున కమిషనర్‌ను ఆయన అభినందించారు. ఇదే తరహాలో నల్లగొండను అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. పానగల్‌లోని డంపింగ్ యార్డును పరిశీలించి అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. డంపింగ్ యార్డు నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏ,బీ, సీ బ్లాక్‌ను పరిశీలించి వీధికుక్కలకు జరుగుతున్న సర్జరీల గురించి ఆరా తీశారు. ప్రతిరోజు 30 వీధి కుక్కలకు తగ్గకుండా పట్టుకుని వాటికి స్టెరైజేషన్, వ్యాక్సిన్ వేస్తున్నట్లు కమిషనర్ వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని శుభ్రతలో ముందుం చాలన్నారు. ఆయన వెంట కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, సిబ్బంది ఉన్నారు.

బక్కతాయి కుంటను సుందరీకరణ చేయాలి

అనంతరం స్థానిక 34వ వార్డులోని శ్రీవెంకటేశ్వర కాలనీలోని పద్మావతి ఉద్యానవనంలో వన మహోత్సవంలో మొక్క నాటారు. అనంతరం కాలనీవాసులు పార్కులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, బక్కతాయి కుంటను సుందరీకరణ చేయాలని, మొయిన్ రోడ్డులోని వివేకనంద విగ్రహం వద్ద సిగ్నల్స్, వేంకటేశ్వర, ఆంజనేయ స్వామి ఆలయాలకు ఆర్చ్ నిర్మాణం చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్ రావుల పూజితావెంకటేశ్వర్లు, కాలనీవాసులు నూకల జైపాల్‌రెడ్డి, కత్తుల షణ్ముఖ, నాగులపల్లి శ్యాంసుందర్, వార్డు ఆఫీసర్ జ్యోతి పాల్గొన్నారు.

రైల్వే యూటీఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీఎం కమలాకర్‌బాబు

యూటీఎస్ యాప్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీసీఎం కమలాకర్‌బాబు, అధికారులు

మిర్యాలగూడ, ఆగస్టు 9 : రైల్వే శాఖ సాధారణ టికెట్ల కోసం యూటీఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణమధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర్‌బాబు కోరారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆయన యూటీఎస్ యాప్ వినియోగం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించి మాట్లాడారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడకుండా సాధారణ రైల్వే టికెట్లను ప్రయాణికులు యాప్ ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. సీఐ ఎన్.రాజు, ఎన్.సతీశ్, టీటీఐలు దాశరథి, టీవీ.రావు, హేమకుమార్, సీనీటీసీ జవహర్‌లాల్ పాల్గొన్నారు.

'గిరిజన దినోత్సవంపై కేంద్రం వివక్ష'

నల్లగొండ ఎంజీయూలో గిరిజనుల వేషధారణలో విద్యార్థినులు

దామరచర్ల, ఆగస్టు 9: గిరిజన దినోత్సవంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గిరిజన దినోత్సవంలో ఆయ న మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మాణాన్ని సైతం పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌నాయక్, ఎర్రనాయక్, శ్రీనునాయక్, నాగేశ్వరరావు రాజు పాల్గొన్నారు.

'ఆదివాసి హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలం'

హాలియా : గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని గిరిజన సంఘ జిల్లా అధ్యక్షుడు కుర్ర శంకర్ అన్నారు. హాలియాలోని త్రివేణి ఓకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న గిరిజన తెగల జీవన విధానం, సంస్కృతి ఆచారాలు, ఆహార అలవాట్లపైన కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ముని నాయక్, శివాజీ నాయక్, నరేష్ నాయక్, హరినాయక్ తదితరులున్నారు.

ఎంజీయూలో..

రామగిరి : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో శుక్రవారం వర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓయు జువాలజీ విభాగం అధ్యాపకుడు డాక్టర్ నాగేశ్వర్‌రావు, ఎంజీయూ ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఆదివాసి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరుమల, మాధురి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు

- ముందస్తు సమాచారంతో ఏ అప్రమత్తంగా ఉన్న రేషన్ డీలర్లు
- 40 దుకాణాల్లోనూ స్టాక్ సరిగ్గా ఉండేలా చర్యలు

నల్లగొండ, ఆగస్టు 9 : జిల్లా కేంద్రంలోని పలు దుకాణాల్లో రేషన్ బియ్యం పక్కదారి పట్టించి బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలతో శుక్రవారం సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం ఐదు బృందాలుగా ఏర్పడి పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ విషయం రేషన్ డీలర్ల యూనియన్ నేత ఆయా దుకాణాల డీలర్లకు ముందస్తుగా సమాచారమివ్వడంతో అంతా అప్రమత్తమైనట్లుతెలిసింది. మొత్తం 40 దుకాణాల్లో తనిఖీ చేయగా ఏ ఒక్క దుకాణంలోనూ నిల్వల్లో తేడా లేకపోవడం గమనార్హం. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం జావేద్, దీపక్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అంజయ్య, చారి, పుల్లయ్య, పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: వైద్య డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మిర్యాలగూడ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నాగార్జునసాగర్: హిల్ కాలనీ ర్యాలీలో పాల్గొన్న ఫారెస్ట్ డివిజన్ అధికారి సంగీత

- ఎమ్మెల్యే బాలూనాయక్
- జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం– పచ్చదనం

కొండమల్లేపల్లి, ఆగస్టు 9: పర్యావరణ పరిరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనంలో భాగంగా కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మొక్కలతో భవిష్యత్ తరాలకు భరోసా ఉంటుందని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 81 మందికి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

రైతు పక్షపాతి ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం రుణాలు పొందిన రైతులకు కొత్తరుణాల రెన్యువల్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీడీఓ రాంరెడ్డి, డాక్టర్ ఉషారాణి, సహకార బ్యాంకు మేనేజర్ వి. రజిత, ఎంపీఓ నర్సింహరావు, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, నా యకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో వెంకటరమణ రైస్‌మిల్స్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, రైస్ మిల్లర్స్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, మాశెట్టి శ్రీనివాస్, లక్ష్మీకాంతం గుప్తా పాల్గొన్నారు. అనంతరంమండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ మొక్కలను నాటి ఇంకుడు గుంతలను తీశారు. విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : కొప్పోల్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

- నందికొండ : నందికొండ హిల్‌కాలనీలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులతో కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. కార్యక్రమంలోఫారెస్ట్ డివిజన్ అధికారి సంగీత ,ఫారెస్ట్ రేంజర్ రాఘవేంద్ర రావు, సెక్షన్ ఆఫీస్ రమేశ్, బీట్ అధికారులు పాల్గొన్నారు.
- పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని బాలాజీనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- గుర్రంపోడ్ :మండలంలోని కొప్పోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి, డీఎస్ఓ వి.వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించారు. ఎంపీడీఓ అండాలు, ఎంఈఓ తరి రాములు, పాఠశాల హెచ్ఎం నోముల యాదగిరి ఉన్నారు.
- నీలగిరి : నల్లగొండ 48వ వార్డు పరిధిలోని నాగార్జున కాలనీలో నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల ఇంటింటిరీ మొక్కలను పంపిణీ చేసి వాటిని నాటారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.
- చిట్యాల : మండలంలోని ఉరుమడ్లలో జరిగిన స్వచ్ఛదనం–పచ్చదనం ముగింపులో ఎంపీడీఓ జయలక్ష్మి మాట్లాడారు. ఇంకుడు–గుంతలు, మరుగుదొడ్డు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో అభివృద్ధి కోసం సహకరించిన సుంకరగోని నర్సింహ, ఈదుల శేఖర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి పాల్గొన్నారు.
- శాలిగౌరారం : మండల కేంద్రంలో పురాతన కాలంలో కూలిన ఇండ్లను తొలంగిచారు. కార్యక్రమంలో పకార్యదర్శి విజయ్‌కుమార్,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీపై అవగాహన

మాట్లాడుతున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, ఆగస్టు 9: ఓటరు జాబితా తయారీపై స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ కరుణాకర్‌రావు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో జాబితా ఏ విధంగా తయారు చేసుకోవాలి, జాగ్రత్తలను, సలహాలను సూచనలు చేశారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య చర్యలను పరిశీలించి మొక్కలను నాటారు. కార్యక్రమం లో ఎంపీఓ మోసిన్‌బిన్‌అహ్మద్, ట్రైనర్ ఉమామహేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్లుఎస్ ఏఈ భవాని

మాడ్గులపల్లి, ఆగస్టు 9: మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ భవాని అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

హాలియా, ఆగస్టు 9 : హాలియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షకార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరె రమేశ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాసికరంగా ఉండటంతో విద్యార్థులు అర్థకలితో ఉండాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు దుస్తువులు, దుప్పట్లు నోట్‌పుస్తకాలు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో నాయకులు వర్షిత్, జానీ,అంజలి, అఖిల్, మహేశ్, అరవింద్, ఆంజనేయులు, మహేందర్, యశ్వంత్ తదితరులున్నారు.

జడ్పీహెచ్ఎస్‌కు మోటారు బహూకరణ

నకిరేకల్, ఆగస్టు 9 : నవ్య క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌కు కరెంట్ మోటార్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నవ్య చాటర్ ప్రెసిడెంట్ కందాల స్వప్నారెడ్డి, ప్రెసిడెంట్ ఎన్. రమాదేవి, సెక్రటరీ డి. పద్మజ, ట్రెజరర్ వై. రమణమ్మ,లయన్ చాటర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, డాక్టర్ డి. సూర్యకుమార్, రామ్మోహన్‌రావు, సెక్రటరీ ఎన్. సూర్యచంద్రరావు, జాయింట్ సెక్రెటరీ వి.వరకాంతం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'దళిత మహిళ పై పోలీసులు చితకబాదడం దారుణం'

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 8 : షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనం నెపంతో దళిత మహిళపై పోలీసులు చితకబాదడం దారుణమని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవరకొండలో శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ దళిత మహిళపై దాడి చేసిన అధికారిని విధుల్లో నుంచి తొలగించాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు చొల్లేటి భాస్కరాచారి, కృష్ణచారి తదితరులున్నారు.

దర్వేశిపురం హుండీ లెక్కింపు

నల్లగొండ సిటీ, ఆగస్టు 9 : కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీని ఈఓ జయరామయ్య, ఆలయ చైర్మన్ అలుగుబెల్లి నర్సింహారెడ్డి సమక్షంలోశుక్రవారం లెక్కించారు. 60 రోజులకు 9,41,846 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పరిశీలకురాలు సుమతి, ఉత్సవకమిటీ మాజీ సభ్యుడు నగేశ్‌గౌడ్, కృష్ణయ్య, యాదగిరి, శ్రీశైలం, మాజీ చైర్మన్ కృష్ణయ్య, పాపయ్య,ఆలయ సీనియర్ అసిస్టెంట్లు చంద్రయ్య, నాగేశ్వర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

కారు బోల్తా

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 9: కారు బోల్తా పడిన ఘటనలో ఐదుగురు యువకులకు గాయాలయ్యాయి. నేరేడుగొమ్ము ఎస్ఐ రాజు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఐదుగురు స్నేహితు లు వైజాక్ కాలనీని సందర్శించేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో బుగ్గతండా వద్ద కారు బో ల్తా పడింది. గమనించిన స్థానికులు కారులో ఉన్న వారిని బయటికి తీశారు. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవరకొండరూరల్, ఆగస్టు 9: దేవరకొండ, కొండభీమనపల్లి, మైనంపల్లి గ్రామాల్లో విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు ఏఈ జమీరొద్దిన్ తెలిపారు. దేవరకొండ, పరిసరప్రాంతాల్లో 11 కేవీ విద్యుత్ తీగలపై చెట్లను తొలగించడం కోసం దేవరకొండ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాల నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయనకోరారు.

మిర్యాలగూడలో..

- మిర్యాలగూడ : మిర్యాలగూడ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ అశోక్‌నగర్, హౌసింగ్ బోర్డు ఫీడర్ల కింద నేషనల్ హైవే టవర్లు నిర్మించడానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈలు కె.వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు పీడర్ల పరిధిలోని అశోక్‌నగర్, ఎన్ఎస్పీ క్యాంప్, వాసవీనగర్, సం తోషిన గర్, హనుమాన్‌పేట, వినోబానగర్, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్ ఏరియాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

- ఎస్ఐ క్రాంతికుమార్

నార్కట్‌పల్లి : తసమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ క్రాంతికుమార్

నార్కట్‌పల్లి, ఆగస్టు 9: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, ఆకారపు నరేశ్, రవీందర్, చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్య న్న, దండు రవి, ఐలయ్య, అరుణ్, పాఠశాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

కొత్తపల్లి హైస్కూల్‌లో ..

నల్లగొండ రూరల్ : మండలంలోని కొత్తపల్లి జడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నల్లగొం డ టూటౌన్ సీఐ డానియల్ , రూరల్ ఎస్ఐ డి.సైదాబాబు,మాజీ సర్పంచ్ రొమ్ముల నాగయ్య, ఏఎస్ఐ శేఖర్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

మిర్యాలగూడ : మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం షీటీమ్ ఆధ్వర్యంలో షీటీమ్ ఎస్ఐ రువ్వ కోటేశ్, ఎస్ఐ షరీఫ్‌లు విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఈవ్‌టీజింగ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలియని వ్యక్తుల వాహనాలపై ఎక్కకూడదని, ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

క్షతగాత్రున్ని పరిశీలిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 9 : నల్లగొండ పట్టణ శివారులోని ఎస్ఎల్‌బీసీ సమీపంలోని మెడికల్ కళాశాల వద్ద జరిగిన శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి గాయాలయ్యాయి. అందే సమయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్లగొండ నుంచి సుంకిశాలకు వెళ్తున్నారు. ప్రమాదాన్ని చూసి ఎస్పీ చలించి వెంటనే క్షతగాతుడి తన కాన్వాయ్‌లోని ఓ వాహనంలో ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సింది.

కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యే వీరేశం పూజలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, ఆగస్టు 9 : శ్రావణ మాసం తొలి శుక్రవారం పురస్కరించుకొని చిట్యాల కనకదుర్గ ఆలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం జరిగిన గోపూజలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అర్చకుడు దౌలతాబాదు వాసుదేవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ద విమల, గంజి వెంకటేశం, వనమా నిఖిల్‌కుమార్, వర కాంతం నర్సిరెడ్డి, రుద్రారం లింగయ్య, జిట్ట సాయిలు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య పాల్గొన్నారు.

షాదీఖానా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నార్కట్‌పల్లి :నార్కట్‌పల్లి మైనార్టీ, షాదీఖానా, ఖబ్రస్థాన్‌ల పెండింగ్ పనులు పూర్తి చేయాలని మైనార్టీ నాయకులు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సమద్, కరీంఖాన్, జానీఖాన్, యూసూఫ్, ఫయాజ్, సలీమ్ పాల్గొన్నారు.

641.55 అడుగులకు పెరిగిన మూసీ నీటిమట్టం

కేతేపల్లి, ఆగస్టు 9 : మూసీ ప్రాజెక్టు నీటిమట్టం శుక్రవారం సాయంత్రం వరకు 641.55 (3.58 టీఎంసీలు) అడుగులకు పెరిగింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి 289.35 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు. కాగా, ప్రాజెక్టు కుడి కాల్వకు నీటి విడుదదల నిలిపి వేయగా ఎడమ కాల్వకు 92.70 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. 45.83 క్యూసెక్కుల నీరు ఆవిరవుతున్నది. కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645(4.46 టీఎంసీలు)అడుగులుగా ఉంది.

కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా రజియా బేగం

నిడమనూరు, ఆగస్టు 9 : ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రజియా బేగం నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిడమనూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రజియా బేగాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజియా బేగం విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సందీప్, జిల్లా అధ్యక్షుడు కందుల వెంకన్నకు ధన్యవాదాలు తెలిపారు.

మర్రిగూడలో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి : సీపీఐ

మర్రిగూడ,ఆగస్టు 9 : మండలకేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ,జూనియర్,డిగ్